
# కలం స్నేహమా - నీకు జోహార్లు



ఎమ్. దుర్గాప్రసాద్

హల్లో మిస్,

ఇంతకు మించి సంబోధించడానికి సాహసించలేను- ఎందుకంటే ఇది ఇంట్రడ్యూసింగ్ లెటర్ కాబట్టి. ఇక ఇక్కడ నేను, అక్కడ మీరు, ఈ లోకంలో ప్రజ అంతా క్షేమమని తలుద్దాం. ఫర్ ది టైమ్ బీయింగ్.

అనుకోకుండా వచ్చిన సైక్లోన్‌లా, అరవై ఎల్.బి.ల హోషుర్‌లా, బోరు కాంపిటీషన్ ప్రైజ్ విన్నర్‌లా ఇతనెవరు అని కన్‌ఫ్యూజ్ అవుతున్నారా ?

ఇట్సాల్‌రైట్. ముందు చేతిలో మీరు చదువుతూ మూసిపుంచిన "బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్" బుక్‌ని తలక్రింద పెట్టుకోండి. ఓ.కె. లెటజ్ ప్రొసీడ్.

నెనెవరోకాదు. మీవాడ్నే, ఐ మీన్ మీ జాతి వాడ్నే....

"మళ్ళీ ఇదేమిటి ప్రఖ్యాత డిటెక్టివ్‌లు సృష్టించే అర్థంలేని సస్పెన్స్‌లాగ అనుకుంటారా?"

మీ కన్నా ఆరేళ్ళు ముందు బాచ్‌కి చెందినవాణ్ణి నేను. నేను ఫస్టియర్ చదివేప్పుడు "అమరావతి" హాస్టల్‌లో నంబరు గురుతేదు. పోర్టికో ఎదురుగా ఉన్న రూమ్‌లో ఉండేవాణ్ణి. సెకండ్ ఇయర్ రైట్‌సైడ్‌వింగ్ బార్బర్ రూమ్ ప్రక్క ఆ ప్రక్క ఎస్ ఆ రూమ్‌లో ఉండేవాణ్ణి. థర్డియర్ ఫోర్తియర్ ఆప్రక్కకు కొద్దిగా వదండి. తల పైకెత్తండి. ఎగ్జాక్ట్లీ అప్‌స్టెయిర్. ఆ రూమ్‌లో ఉండేవాణ్ణి. వెంటిలేషన్ బాగుంటుంది కదూ. ఎదురుగాకాలేజీ మీద టవర్‌క్లాక్ టైమ్ తెలుపుతూ కాలేజీని గుర్తు చేసేది. ఫైనల్ ఇయర్ అజంతా హాస్టల్ కు మారాను. పోర్టికో లెఫ్ట్‌సైడ్ సెకండ్ రూమ్- ఆఁ అదే. ఎదురుగా కాలేజీ వర్క్‌షాప్. ఎ బిట్ బోర్. అటు ప్రక్క ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లాబ్‌లు.ఆ ప్రక్క కొత్తగా కట్టిన ఫిజిక్స్, కెమెస్ట్రీలాబ్స్.. ఇవతలి వైపు మెకానికల్‌లాబ్, హైడ్రాలిక్స్ లాబ్, ఫ్లూయిడ్ మెకానిక్స్ లాబ్ ఉంటాయి కదూ.ముందు కాంటీన్, ఆముందు కాలేజి. అంతా హడావిడి కాని కాలేజీ అంటి పెట్టుకొన్నట్లుండేది హాస్టల్.

ఉపోద్ఘాతం ఆపి అసలు విషయానికొద్దాము. మరో పని చేయలి. రేపు ఎర్లి మోణింగ్ లేవండిఎగ్ షాంపుతో తలంటి, బ్రేక్‌ఫాస్టు కొట్టి తరువాత మీకున్న చీరలో ఆ సన్న డిజైన్ స్నఫ్ కలర్ శారీ మాచింగ్ బ్లజ్‌తో డ్రస్ చేసుకోండి. ముఖాన క్రీమ్ మాసేజ్‌చేసి అదే మాచింగ్ కలర్ బొట్టు కను బొమ్మల మధ్య పెట్టండి. వెండి చెవి కమ్మల సెట్ తగిలించండి.

ఫాంటాస్టిక్, లవ్లీగా వున్నారు.

ఓ వర్క్‌షాపు ఉంది కాని యూనిఫామ్ వేసుకోవాలని బాధపడ్తున్నారా? ధైర్యం చేసి ఎగ్జాట్టి కాలేజీ ఆఫీస్ క్లర్క్ దగ్గరకు పరిగెత్తండి. అతను. అదే - బ్లాక్‌చాప్, షోడాబుడ్డి కళ్ళద్దాలు, గారపళ్ళ మధ్యన కిళ్ళీతో వండిన ఎర్రని నాలుకతో పలుకరిస్తే "ఏందప్పా" అంటాడు చూశారా, ఎస్- అతని దగ్గర మాబ్యాచ్ స్టూడెంట్సు లిస్ట్ చూడండి. తిరగేయండి అక్కడ ఆగండి- అతనే.

....వి. కిరణ్; బి. టెక్ (ఎలక్ట్రికల్)
జె.టి.యు. కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్,
అనంతపూర్

....నేను ప్రస్తుతం హెవీ ఎలక్ట్రికల్స్‌లో పని చేస్తున్నాను. ఇఫ్ యూ డోంట్ మైండ్.... విల్ యూ మైండ్"

"ఐ థింక్" ....నో

కాబట్టి మీరు మీ ఫొటోతోపాటు మీ అభిప్రాయాన్ని నా సెల్ఫ్ అడ్రస్‌కవర్లో పంపుతున్నారు. అదే మన కలం స్నేహానికి నాంది. ఉంటా . రిమైన్

—కిరణ్

* * *

ఆ వారం చివరలో వచ్చిన నా అడ్రసు కవరు చింపాను.

"సారీ నేను మాధవిని కాదు అయామ్ మాధవ్, బి. టెక్ (సివిల్), థర్డియర్" అని రిప్లయి చదివిన నేను అవాక్కయ్యాను

* * *

వచ్చు. సాక్ష్యాధారాలు లేని నికృష్ట చావు చావచ్చు. అంతేసార్, అంతే. అందుకే నా శ్యామ్‌ని దక్కించుకోవాలంటే విడాకులు కావాలిసార్. విడాకులుకావాలి" మళ్ళా ఓ నిమిషం ఆగి కళ్ళుతుడుచుకుంది.

"మీరైనా నా శ్యామ్‌కి ప్రాణభిక్షపెట్టండి సార్, నా మాంగల్యం నిలపండి సార్." ఏడ్చుకుంటూ మేజాపై తలవాల్చింది.

భర్తకు విడాకులిచ్చి మాంగల్యం నిలుపుకోవాలనుకునే ఓ చిత్రమైనకేసు ఏరోజుల్లో, ఏ పురాణాల్లో,ఏ కథల్లో విన్నాం, ఇలాంటి పతివ్రతాకథని."అశ్లీలం.అనాగరికతలోనిండిపోయింది యీ "నవనాగరికలోకం" అనే వాళ్ళు యీ సంఘటల వింటే ఏమవుతారు? ఏం సమాధానాం చెబుతారు?

మనిషి సామాజిక మనుగడకు చేసిన చట్టాలని ఎంత నీచానికి వాడుకుంటున్నారు!!

కళ్ళులేని ధర్మదేవత, నోరులేని ప్రజలగోడు కనగలదా? తను ఏం చేయాలి ??

ఏం చేయాలన్నా సాక్ష్యం కావాలిగా! కాని నిజాన్ని బయటపెట్టే సాక్ష్యం ఎవరిస్తారు? న్యాయం పీకనొక్కి అధర్మం గొంతెత్తితే ఎవరు మాత్రం ఏం చేయగలరు.

జడ్జిగారు, కళ్ళకి గంతలు కట్టుకొని న్యాయాన్ని గుడ్డిగా తూస్తున్న ధర్మదేవత కేసి నిర్వికారంగా చూస్తూ వుండిపోయారు.